neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

మన కోసం మన వార్త

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 12 సోమవారం, అక్టోబర్ 2026 సంపుటి : 16 సంచిక :01 పేజీలు 12 వెల : 5/-

## ఢిల్లీలో బారికేడ్లు తొలగించండి, మెట్రో నడపండి.. ఇంటర్నెట్‌పై ఆంక్షలు వద్దు: సుప్రీంకోర్టు

- ఢిల్లీలో అనవసర బారికేడ్ల తొలగింపునకు సుప్రీంకోర్టు ఆదేశం
- ప్రజా ప్రయోజనాల దృష్ట్యా తప్ప మెట్రో, రైలు సేవలు ఆపవద్దని సూచన
- శాంతియుత నిరసనకారులను అక్రమంగా నిర్బంధించరాదని స్పష్టీకరణ
- నిరసనల వేళ ఆంక్షలపై దాఖలైన పిటిషన్లపై ప్రత్యేక విచారణ
- ఇంటర్నెట్, మెట్రో సేవలు పునరుద్ధరించామని కోర్టుకు తెలిపిన కేంద్రం

దేశ రాజధాని ఢిల్లీలో నిరసనల నేపథ్యంలో విధించిన కఠిన ఆంక్షలపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. శాంతిభద్రతలు లేదా ట్రాఫిక్ సమస్యలు ఉంటే తప్ప, మిగతా అన్ని చోట్లా ఏర్పాటు చేసిన బారికేడ్లను సమీక్షించి తొలగించాలని అధికారులను ఆదేశించింది.

## హైదరాబాద్ డ్రగ్స్‌కు మూలం గోవానే

# రేవంత్ సంచలన ఆరోపణ

- గోవాలో రేవంత్ రెడ్డి పర్యటన
- సీఎం ప్రమోద్ సావంత్ లక్ష్యంగా ఆరోపణలు
- ఆయన ప్రమోద్ సావంత్ కాదు, ప్రాపర్టీ సావంత్ అని విమర్శ
- హైదరాబాద్‌లో పట్టుబడిన డ్రగ్స్‌కు మూలం గోవానేనని ఆరోపణ
- భూములను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని మండిపాటు
- గోవాను కాపాడుకోవడానికి కాంగ్రెస్ అధికారంలోకి రావాలని పిలుపు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గోవాలోని బీజేపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గోవాను డ్రగ్స్‌కు అడ్డాగా మార్చారని, ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ కాదు, భూములు కబ్జా చేస్తున్న 'ప్రాపర్టీ సావంత్' అని ఆయన పదునైన విమర్శలు చేశారు. గోవాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన 'గోయ్ రాఖోన్న్' (సేవ్ గోవా) యాత్రలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.బీజేపీ పాలనలో గోవా యువత నిరుద్యోగంతో నిరాశకు లోనవుతున్నారని, ప్రమాదకరమైన మాదకద్రవ్యాలకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. "హైదరాబాద్‌లో పట్టుబడుతున్న డ్రగ్స్‌కు మూలాలు గోవాలోనే ఉన్నాయి. అక్కడి నుంచే దేశంలోని ప్రధాన నగరాలకు మాదకద్రవ్యాలు అక్రమంగా రవాణా అవుతున్నాయి" అని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. దిశా డైలీ కథనం ప్రకారం, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌లతో డ్రగ్స్ నెట్‌వర్క్‌లను కూల్చివేశామని, కానీ గోవా మాత్రం డ్రగ్స్‌కు ప్రధాన కేంద్రంగా మారిందని ఆయన తెలిపారు.గోవా సీఎం ప్రమోద్ సావంత్‌పై విమర్శలు కొనసాగిస్తూ, ఆయన భూములను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. గోవా అస్తిత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని, బీజేపీ ప్రభుత్వం స్థానిక ప్రజల పట్ల తీవ్ర వివక్ష చూపుతోందని మండిపడ్డారు.రెండుసార్లు బీజేపీని నమ్మి గోవా ప్రజలు మోసపోయారని రేవంత్ అన్నారు. రాష్ట్ర భవిష్యత్తును, యువతను కాపాడుకోవాలంటే బీజేపీ అస్తవ్యస్త పాలనకు చరమగీతం పాడాలని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.



# ప్రభుత్వం భయపడుతోంది..

### అందుకే సీఈసీపై పోరాటాన్ని తమపైకి మళ్లించుకుంది: సీజేపీ

- సీఈసీకి వ్యతిరేక నిరసనను ప్రభుత్వం తమపైకి మళ్లించుకుంటోందని సీజేపీ ఆరోపణ
- గత 72 గంటల్లో దేశంలో ఎమర్జెన్సీని మించిన అరాచకం చూశామన్న అశుతోష్ రంకా
- మోదీ, అమిత్ షా ఆదేశాలతోనే ఎన్నికల సంఘం పనిచేస్తోందని విమర్శ
- సీజేపీ వ్యవస్థాపకుడి కుటుంబ విషాదంలో ఢిల్లీ పోలీసుల తీరు అమానుషమని వ్యాఖ్య
- తమ పోరాటానికి మద్దతిచ్చిన నలుగురు మాజీ ముఖ్యమంత్రులకు కృతజ్ఞతలు

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా తాము చేస్తున్న శాంతియుత నిరసనలను చూసి కేంద్ర ప్రభుత్వం భయపడుతోందని, అందుకే ఈ పోరాటాన్ని మోదీ, అమిత్ షాలకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరా టంగా మార్చుకుందని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) తీవ్రంగా ఆరోపించింది. ముందస్తు అరెస్టు కింద అదుపులోకి తీసుకున్న తర్వాత విడుదలైన కొన్ని గంటలకే, సీజేపీ సహ కన్వీనర్ అశుతోష్ రంకా ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడారు.




## సిరిసిల్ల జేఎన్టీయూ విద్యార్థుల సమస్యలపై రేవంత్ రెడ్డికి కేటీఆర్ విజ్ఞప్తి

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరి ంచాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. కళాశాల శాశ్వత క్యాం పస్ నిర్మాణంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించి, విద్యార్థుల విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకం కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. 2021లో రూ. 402 కోట్ల పరిపాలనా అనుమ తులతో మంజూరైన జేఎన్టీయూ ఇంజినీ రింగ్ కళాశాల శాశ్వత క్యాంపస్ నిర్మాణం ఇప్పటికీ పెండింగ్‌లో ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. మండేపల్లి గ్రామంలో 20 ఎకరాల భూమిని కేటాయి ంచినప్పటికీ, నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడంతో కళాశాల ప్రస్తుతం అగ్రహా రంలోని డిగ్రీ కళాశాల ప్రాంగణంలో తాత్కాలికంగా కొనసాగుతోందని తెలిపారు. కళాశాలను ప్రస్తుత ప్రాంగణం నుంచి మరో ప్రైవేటు భవనానికి తరలించే ప్రతి పాదనలు విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి ఇబ్బందులు కలిగించే అవకాశం ఉందని పేర్కొ న్నారు.ఇప్పటికే ఉన్న తరగతి గదులు, ప్రయోగశాలలు, ఇతర మౌలిక సదు పాయాలు నిరుపయోగం కాకుండా చూడాలని సూచించారు.



...మిగతా 2 లో...

## ఎమర్జెన్సీ గురించి రాహుల్ ముందు నేర్చుకోవాలి: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

- ఇప్పుడున్నది ఎమర్జెన్సీ కాదు, ముందు జాగ్రత్త చర్యలేనన్న కిషన్ రెడ్డి
- ప్రజాస్వామ్యంపై పాఠాలు చెప్పే అర్హత కాంగ్రెస్‌కు లేదని విమర్శ
- తెలంగాణకు వచ్చి చూడాలంటూ రాహుల్ గాంధీకి సవాల్
- బీజేపీ కార్యక్రమాలను రేవంత్ సర్కార్ అడ్డుకుంటోందని ఆరోపణ
- దేశంలో అశాంతికి కొన్ని శక్తులు కుట్ర పన్నుతున్నాయని వ్యాఖ్య

నిజమైన ఎమర్జెన్సీ అంటే ఏమిటో, ఆ సమ యంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడ్డారో రాహుల్ గాంధీ ముందుగా తెలుసుకోవాలని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి హితవు పలికారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష బీజేపీని ఎలా అణచివేస్తోందో స్వయంగా చూడటానికి రావాలని ఆయన రాహు ల్‌ను ఆహ్వానించారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న ఆంక్షలను, 1975లో ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీతో విపక్షాలు పోల్చడంపై



## అయ్యప్ప స్వామి ఆలయానికి 630 సిమెంట్ బ్యాగుల విరాళం

సుమారు రూ. 2 లక్షల విలువైన సిమెంట్‌ను అందించిన ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి.. దాతృత్వానికి కమిటీ సభ్యుల కృతజ్ఞతలునందిపేట్: నందిపేట్ మండలంలోని శ్రీ కేదారేశ్వర అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణ పనులకు ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి తన వంతు సహాయంగా 630 సిమెంట్ బ్యాగులను విరాళంగా అందించారు. ఈ సిమెంట్ బ్యాగుల విలువ సుమారు రూ. 2 లక్షలు ఉంటుందని తెలిపారు. ఆలయ నిర్మాణం, అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో వినయ్ కుమార్ రెడ్డి ఈ విరాళాన్ని అందించడం పట్ల అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు, ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి సహకరించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ రెడ్డి దాతృత్వాన్ని ప్రత్యేకంగా అభినందిస్తూ అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే డొంకేశ్వర్, నందిపేట్ మండలాలత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు శ్రీశ్రీశ్రీ కేదార్నంద స్వామి, అధ్యక్షులు సక్కర్ రెడ్డి గురు స్వామి, అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులు మల్లేష్ గురు స్వామి, మోర్తాడ్ ముత్యం గురుస్వామి, శ్రావణ్ గురు స్వామి, ప్రజాపతి గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సీఈసీపై పోరు...

### దా పడిన రాహుల్ గాంధీ గోవా పర్యటన!

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా విపక్షాల నిరసనలు
- ఢిల్లీ ఆందోళనల్లో పాల్గొనాలని రాహుల్ గాంధీ నిర్ణయం
- ప్రస్తుతానికి వాయిదా పడిన గోవా పర్యటన
- రాహుల్ పర్యటన వాయిదాపై గోవా కాంగ్రెస్‌లో భిన్నాభిప్రాయాలు

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తన గోవా పర్యటనను వాయిదా వేసుకునే అవకాశం ఉంది. కేంద్ర ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా విపక్షాలు తలపెట్టిన ఆందోళనల్లో పాల్గొనేందుకు ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. వచ్చే వారం ఢిల్లీలో జరగనున్న ఈ నిరసన కార్యక్రమాల్లో ఆయన పాలుపంచుకోవాల్సి ఉన్నందున, గోవా పర్యటనను రీషెడ్యూల్ చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.



# 'ఓట్ల చోరీ'ని ఆపాలి...

### సుప్రీంకోర్టు వరకు 'ఇండియా మార్చ్'.. భయపడకుండా రండి




## నూతన అధ్యక్షులు ఈది యాదగిరికి ఘన సన్మానం

నీలగిరి వార్త

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ గ్రామానికి చెందిన ఈది యాదగిరి గజ్వేల్ మండలం మహాజన సోషలిస్టు పార్టీ(ఎమ్మెస్పీ) నూతన అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా ప్రజ్ఞాపూర్ గ్రామానికి చెందిన దళిత నాయకులు శాలువాగప్పి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా గజ్వేల్ మండల సోషలిస్ట్ పార్టీ(ఎమ్మెస్పి) అధ్యక్షులు ఈది యాదగిరి మాట్లాడుతూ నాకు నమ్మకంతో పదవి ద ప్రజల హక్కుల కోసం కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞాపూర్ దళిత నాయకులు డాకని బిక్షపతి, సల్ల శ్రీనివాస్, గుండ్ర సాయి నర్సింలు, దమ్మని కిష్టయ్య, డాకని దత్తయ్య, ఈది దుర్గయ్య, డాకని కుమార్, గుండ్ర రామచంద్రం, డాకని యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అల్పాహారం పంపిణీ

**దేవరకొండ నీలగిరి వార్త**

పితృ వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని ఆసుపత్రులు బస్టాండు ఇతర ప్రాంతాలలో పితృ దేవుళ్ళ జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమాలు అత్యద్భుతంగా జరుగుతున్నాయని లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ గుద్దేటి జగ్గయ్య అన్నారు. దొడ్డి సాయన్న వెంకటమ్మ,లకుమారపు గురవయ్య నరసమ్మ ల జ్ఞాపకార్థం దొడ్డి సాయన్న వెంకటమ్మ ల కుమారులు దొడ్డి గిరి శాంతి, దొడ్డి శంకరయ్య సుధారాణి, దొడ్డి శాంత కుమార్ రాధిక ల ఆర్థిక సహాయంతో శనివారం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద 300 మందికి ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వచ్చిన వారితోపాటు సహాయకులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ గుద్దేటి జంగయ్య మాట్లాడుతూ గతించిన వారి జ్ఞాపకాలను గుర్తు చేయడం కోసం ఈరోజు పెట్టే అన్నదాన కార్యక్రమాలలో పితృ దేవుళ్లకు చేరుతుందని అన్నారు. రెండు కుటుంబాల వ్యక్తుల జ్ఞాపకార్థం బహూత్తరమైనటువంటి కార్యక్రమాన్ని నిర్వహించిన దొడ్డి సాయన్న వెంకటమ్మల కుటుంబ సభ్యులను అభినందిస్తున్నట్లు తెలిపారు,లయన్స్ క్లబ్ సమాజంలోని అవసరాలు ఉన్న వారిని గుర్తించి వారికి తాముస్నామంటూ ధైర్యాన్ని ఇచ్చేటువంటి సంస్థ అని తెలిపారు.



# మునుగోడులో బతుకమ్మ జాతర.. ఆడపడుచుల సందడి!

**వేలాదిగావేలాదిగా తరలివచ్చిన మహిళలు.. పూల పండుగలోపాల్గొన్నకోమటిరెడ్డిలక్ష్మి,ఎమ్మెల్యేరాజగోపాల్‌రెడ్డి**

**గట్టుపల్, మునుగోడు, నీలగిరి వార్తా ప్రతినిధి అక్టోబర్ 11:**

మునుగోడులో బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పూల పండుగను పురస్కరించుకొని ఆదివారం మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన వేడుకలకు వేలాదిగా మహిళలు తరలివచ్చారు. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు ఆటపాటలు, జానపద గీతాల నడుమ ఉత్సాహంగా సాగాయి. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలతో ప్రాంగణమంతా పండుగ శోభను సంతరించుకుంది.ఫౌండేషన్ చైర్‌పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి మహిళలతో కలిసి బతుకమ్మలతో వేడుకల ప్రాంగణానికి చేరుకున్నారు. వేదమంత్రాల నడుమ పూజలు నిర్వహించి, 15 అడుగుల భారీ బతుకమ్మకు హారతి ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డితో కలిసి సంబురాలను ప్రారంభించారు. కుటుంబ సమేతంగా వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ సందడి చేశారు.పాటలతో హోరెత్తిన ప్రాంగణం సంప్రదాయ బతుకమ్మ పాటలతో పాటు డీజే పాటలకు మహిళలు ఉత్సాహంగా ఆడిపాడారు. కోమటిరెడ్డి లక్ష్మి మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ వారిలో ఉత్సాహం నింపారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతి ఆరాధనకు ప్రతీక అని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ అస్తిత్వాన్ని, మహిళల ఐక్యతను చాటిచెప్పే ఈ పండుగ ప్రతి ఇంటా సంతోషాన్ని నింపుతుందన్నారు. మునుగోడు నియోజకవర్గంలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని, ఆడపడుచులు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రైతులు సుభిక్షంగా ఉండాలని, గ్రామాలు అభివృద్ధి చెందాలని, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు భావితరాలకు అందాలని కోరుకున్నారు. మహిళలతో మమేకమైన ఎమ్మెల్యే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి మహిళల వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరించారు. తమ మధ్యకు వచ్చిన ఎమ్మెల్యేతో మహిళలు ఉత్సాహంగా ముచ్చటించారు. వేడుకలకు వచ్చిన మహిళలకు నిర్వాహకులు భోజన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.





# బాలానగర్‌లో వైభవంగా శ్రీ దేవీ శరన్నవరాత్రోత్సవాలు ప్రారంభం

**-- శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు..**

**భక్తులతో కిటకిటలాడిన ఆలయం**

**నీలగిరి వార్తా**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ ఫతేనగర్‌లోని జవహర్ కాలనీలో కొలువుదీరిన శ్రీ కనకదుర్గా దేవి, శీతలా దేవి, కాళికా దేవి ఆలయంలో శ్రీ దేవీ శరన్నవరాత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వైభవంతో ఘనంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం అమ్మవారి నామస్మరణతో, భక్తుల సందడితో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. శరన్నవ రాత్రుల తొలి రోజును పురస్కరించుకొని ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవతో పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం పంచామృతాభిషేకం, సామూహిక కుంకుమార్చన, దుర్గా హవనం వంటి విశేష పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు భక్తిప్రపత్తులతో పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. కుటుంబాల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సకల శుభాలు కలగాలని అమ్మవారిని ప్రార్థించారు. నవరాత్రోత్సవాల తొలిరోజున అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. శరన్నవరాత్రుల్లో అమ్మవారు రోజుకో రూపంలో భక్తులకు దర్శనమివ్వడం విశేషమని, ఈ పవిత్ర రోజుల్లో అమ్మవారిని ఆరాధించడం వల్ల ఆధ్యాత్మిక ప్రశాంతత, మనోధైర్యం కలుగుతాయని భక్తులు విశ్వసిస్తారు.ఈ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ భక్తుల కోసం పసుపు, కుంకుమ అందించే కార్యక్రమంతో పాటు సామూహిక లలితా సహస్రనామ పారాయణాన్ని నిర్వహించనున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు ఆకాంక్షిస్తున్నారు. నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను భక్తులకు అందు బాటులో ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు. దోర్బల కాశీనాథ్ శర్మ పర్యవేక్షణలో, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శరన్నవరాత్రోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఉత్సవాలు విజయవంతంగా కొనసాగేందుకు ఆలయ కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేపట్టారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరికీ సుఖశాంతులు, సౌభాగ్యాలు కలగాలని భక్తులు ఆకాంక్షించారు.



# వెట్టి చాకిరి కి విముక్తి పలుకుదాం అనే నాటికపై కళా ప్రదర్శన..

**నీలగిరి వార్తా**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ కాగజ్ నగర్ అంబేద్కర్ చౌరస్తా లో తెలంగాణ ప్రభుత్వం కార్మిక శాఖ మంత్రి ఆదేశాల మేరకు వెట్టి చాకిరి కి విముక్తి పలుకుదాం అనే నాటికపై కళా ప్రదర్శన ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమాల్లో స్థానిక 30 వార్డు కౌన్సిలర్ మాణిక్యరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎంతోమంది వలస జీవితాలను అనుభవిస్తున్న కార్మికులకు ఈ యొక్క సువర్ణ అవకాశమని ఆయన అన్నారు అదేవిధంగా వారికి ఎలాంటి సమస్యలు వచ్చినా కూడా తెలంగాణ ప్రభుత్వం కార్మిక శాఖ ప్రత్యేకమైన హెల్ప్ లైన్ ని ఏర్పాటు చేసి వారికి సంబంధించిన శాఖలకు తగిన సూచనలు సలహాలు ఇస్తూ..08069434343 అనే నెంబర్కు కాల్ చేస్తే వెంటనే అధికారులు అప్రమత్తమై వారి సమస్యలను పరిష్కరిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గజవెల్లి ప్రతాప్ బృందం చే ప్రదర్శించిన కళా ప్రదర్శన ఎంతోమంది హృదయాలను ఆకట్టుకున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కళాకారుడు తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం సిర్పూర్ కాగజ్ నగర్ జిల్లా అధ్యక్షులు డోంగ్రి సంతోష్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కళారూపాలు ప్రదర్శిని కళాకారులు జవ్వాజి ప్రవీణ్ కుమార్, గజవెల్లి రాజశేఖర్, దూపకుంట రవి, డప్పు రంజిత



# వైస్సార్సీపీ పార్టీ రాష్ట్ర ఎస్ఈసీ సభ్యుడిగా సామంతపూడి సూరిబాబు

**తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి అధికారిక ఉత్తర్వులు జారీ**

**నీలగిరి వార్తా**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (ఎస్ఈసీ) సభ్యుడిగా టీ. నరసాపురం మండలంలోని బొర్రంపా లెం గ్రామానికి చెందిన ప్రముఖ నాయకుడు సామంతపూడి బాల సూర్యనా రాయ ణ రాజు (సూరిబాబు) నియమితుల య్యారు. ఈ మేరకు తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి నియామక ఉత్తర్వులు అధికారికంగా వెలువడ్డాయి. తనకు ఈ కీలక బాధ్యత అప్పగించినందుకు సూరిబాబు పార్టీ అధినేత వైఎస్ జగనర్గ మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి మరి యు ప్రజా సమస్యల పరిష్కారానికి శక్త్యనుసారంగా, శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాగా, సూరిబాబు గతంలో జెడ్పీటీసీగా బాధ్యతలు నిర్వర్తించడమే కాకుండా, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా మండల అభివృద్ధిలోనూ, పార్టీ శ్రేణులను ఏకతాటిపైకి తేవడంలోనూ కీలక పాత్ర పోషించారని పలువురు నాయకులు గుర్తుచేసుకున్నారు. ఆయన నియామకం పట్ల స్థానిక నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

# నేనావత్ హన్మానాయక్ ని పరామర్శించిన మిత్రబృందం

**దేవరకొండ నీలగిరి వార్త**

అనారోగ్యంతో బ్రాహ్మణపల్లిలోని తన అల్లుడి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న నేనావత్ హన్మానాయక్ ని ఆదివారం మిత్రబృందం కలిసి పరామర్శించింది. గతంలో దేవరకొండ ఎల్ఐసీ బ్రాంచీలో సీనియర్ బ్రాంచ్ మేనేజర్‌గా సేవలందించిన ఎస్. రామూ చౌహాన్ తో పాటు ఏ. ఎల్లయ్య రామావత్ థాక్రూ, నేనావత్ రంగానాయక్ నారమోని మల్లేశ్ యాదవ్ సపావతు చిన్నా నాయక్ వాంకనావతు ఖండియా నాయక్ ఈ పరామర్శలో పాల్గొన్నారు. హన్మానాయక్ ఆరోగ్య పరిస్థితిని, క్షేమ సమాచారాన్ని అడిగి తెలుసుకొని, ధైర్యంగా ఉండాలని సూచిస్తూ వారిలో మనోధైర్యాన్ని నింపారు. వారి కుటుంబ సభ్యులను కూడా ఆప్యాయంగా పలకరించి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఎస్. రామూ చౌహాన్ మాట్లాడుతూ, భగవంతుని కృపతో, మా తాత ఆశీస్సులతో నేనావత్ హన్మానాయక్ త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. వారు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏనుగుంటి ఎల్లయ్య రమావత్ ఠాకూర్ నేనావత్ రంగానాయక్, నారమోని మల్లేష్ యాదవ్, వాక్కు దావత్ కడియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# తేరటుపల్లిలో వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**బాలా త్రిపురసుందరిగా దర్శనమిచ్చిన అమ్మవారు**

**విగ్రహాన్ని అందజేసిన మాజీ సర్పంచ్ మలిగ శ్రీశైలం అండాలు దంపతులు..**

**రథాన్ని సమర్పించిన మల్లేష్ లక్ష్మి దంపతులు**

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, అక్టోబర్ 11:**

గట్టుప్పల్ మండలంలోని తేరటుపల్లి గ్రామంలో ఆదివారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. బ్రాహ్మణ శ్రీ మాడ పాపయ్య శర్మ, పాల పవన్ శర్మ వేదమంత్రచారణతో ఘనంగా పూజలు నిర్వహించారు.అమ్మవారి విగ్రహాన్ని గ్రామ మాజీ సర్పంచ్ మలిగ శ్రీశైలం అండాలు దంపతులు అందజేశారు. అమ్మవారికి వారి కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో ఘనంగా పూజ నిర్వహించారు. పట్టు వస్త్రాలను సమర్పించి అమ్మవారిని సుందరంగాలంకరించారు.ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు బాలా త్రిపురసుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.ఉత్సవాల నిర్వహణ కోసం, అమ్మవారి ఊరేగింపు కు బిల్డర్ వరికుప్పల మల్లేష్ లక్ష్మి దంపతులు రథాన్ని సమర్పించారు. అమ్మవారి పూజలు, భక్తుల సందడితో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కావడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. పూజా కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సింగం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరమల్ల శ్రీశైలం, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ, కాంగ్రెస్ నాయకులు నాయకులు చనమల్ల వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపిటిసి గొరిగ సత్తయ్య, వీరమల్ల యాదయ్య, కక్కునూరి కనకయ్య, పగిల శ్రీను, మాజీ ఉపసర్పంచ్ గిరి నరసింహ, మల్లిగా లింగస్వామి, వార్డు మెంబర్లు పద్మశాలి సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# అబ్దుల్ నభి నివాసంలో గ్యార్మీ దావత్ లో పాల్గొన్న జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి

**నీలగిరి వార్తా**

బొల్లారం డివిజన్272 పరిధిలోని వైయస్సార్ కాలనీకి చెందిన మైనారిటీ నాయకులు అబ్దుల్ నభి నివాసంలో ఏర్పాటు చేసిన గ్యార్మీ దావత్ వేడుకల్లో ముఖ్య అతిథులుగా జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి పాల్గొన్నారు.అబ్దుల్ నభి కుటుంబ సభ్యుల ఆత్మీయ ఆహ్వానం మేరకు విచ్చేసిన కొలన్ బాల్ రెడ్డికి స్థానిక మైనారిటీ సోదరులు శాలువాతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న అయన,అబ్దుల్ నభి కుటుంబ సభ్యులకు మరియు స్థానిక ముస్లిం సోదరులకు గ్యార్మీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో బొల్లారం మాజీ కౌన్సిలర్లు వి.వేణుపాల్ రెడ్డి, టి.సాయికిరణ్ రెడ్డి,మన్నే సతీష్ ముదిరాజ్ ,వట్టిపల్లి శ్రీకాంత్ యాదవ్,మాజీ ఎంపీటీసీలు అరూర్ రత్నం,ఎండీ మునీర్, మైనారిటీ నాయకులు ఖాసీం, ఖలీల్,ఎండీ తాహిర్,సలీం, హాఫీజ్ కాలనీ వాసులు పాల్గొన్నారు.



# కరెంటు కోతలతో రైతుల పట్ల శాపంగా మారిన రేవంత్ సర్కార్




-ఎల్ నీనో తీసుకువచ్చిన కరువు కాదు రేవంత్ రెడ్డి తీసుకువచ్చిన కరువు

-ట్యాంకర్లతో పంటలను పండించుకోవాల్సిన దుస్థితికి తీసుకువచ్చిన అసమర్ధ సర్కార్

-వెంటనే హల్దీవాగులోకి కూడవెల్లి వాగుల్లోకి సాగునీరు విడుదల చేయాలి.

-వంటేరు ప్రతాప్ రెడ్డి

నీలగిరి వార్తా

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలంలోని పిడిచేడ్ గ్రామంలో వరి పంటలకు కరెంటును ఇవ్వకపోవడంతో, మల్లన్న సాగర్ నుండి కాలువలలోకి సాగునీరును విడుదల చేయకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయి ఆదివారం పిడిచేడ్ గ్రామంలో కౌలు రైతులు పసులాది రమేష్, గద్ద మధు, గద్ద నవీన్ లు కౌలుపై వరి పంటలను వేసుకున్నారు. ఎండిపోతున్న వరి పంటలను రైతులతో పొలంలోకి వెళ్లి గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ అసమర్ధ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుర్మార్గపు ప్రభుత్వం విధానాల వలన కరెంట్ ఇవ్వకపోవడంతో తాము కౌలు పై తీసుకున్న వరి పంటలు ఎండిపోతున్నాయని, ఎకరానికి 30 వేల వరకు పెట్టుబడి పెట్టామని, కరెంటు 6 గంటల అరకొర కరెంటుతో పంటలు ఎండిపోతున్నాయని, అప్పులు తీసుకువచ్చి ట్యాంకర్ కు 3000 చొప్పున వెచ్చించి టాంకర్ ద్వారా తమ పంటలకు నీళ్లు పారిస్తున్నామని తన్నీరు మున్నీరవుతూ తమ బాధను, తమ ఆవేదనను వ్యక్తం చేస్తా ఉంటే మనసు బాధించిందని వంటేరు ప్రతాప్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడిన రైతులను ఏడిపిస్తున్న రేవంత్ రెడ్డికి రైతుల ఉసురు తగులుతుందని అన్నారు. దాదాపు పిడిచేడ్ గ్రామంలోని 600 పైచిలుకు ఎకరాలు పంటలకు నీళ్లు లేక కరెంటు రాక ఎండిపోయే పరిస్థితిలో ఉన్నాయని తెలిపారు. మల్లన్న సాగర్ కెనాల్ నుండి కూడవెల్లి వాగులోకి కేసీఆర్ ప్రభుత్వం పంటలకు నీళ్లు అందించేది అన్నారు. నేడు రేవంత్ రెడ్డి దుర్మార్గ ప్రభుత్వం రైతులపై కక్షతో మల్లన్న సాగర్ లో కొద్దిపాటి నీళ్లు ఉన్న కూడవెల్లి వాగులోకి సాగునీరును వదిలిపెట్టకపోవడం వలన దాదాపు గజ్వేల్ నియోజకవర్గం లోని 20 గ్రామాలతో పాటు దుబ్బాక నియోజకవర్గం, మిడ్ మానేరు వరకు కాలువల వెంబడి వేసుకున్న రైతుల పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. 24 గంటల కరెంటు ఇవ్వాలని, కాలువలలో సాగునీరులను విడుదల చేయాలని సబ్ స్టేషన్ల ఎదుట, రోడ్లపై ఎన్ని ధర్నాలు చేసిన, రైతులు ట్యాంకర్ కు 3000 చొప్పున ఖర్చు చేసి నీళ్లను పంట పొలాల్లోకి వదిలినఎన్ని నిరసన కార్యక్రమాలు చేపట్టిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పట్ల కనికరం లేదని అన్నారు. వర్షాకాలానికి ముందే ఎల్ నీనో ప్రభావం ఉంటుందని శాస్త్రవేత్తలు చెప్పిన రేవంత్ రెడ్డి వర్షపునీరును ఒడిసి పట్టకుండా, ప్రాజెక్టులు నింపకుండా గోదావరి నదిలో లక్షకుల క్యూసెక్కుల నీరు సముద్రంలో పోయిందని మండిపడ్డారు దానికి కారణం రేవంత్ రెడ్డి మొండి వైఖరి అని అన్నారు. కాలేశ్వరం కొండపోచమ్మ సాగర్ మల్లన్న సాగర్ రంగనాయక సాగర్ లాంటి ప్రాజెక్టులలో నీటి నిల్వ ఉంటే ఈ ఈ పరిస్థితులు ఎదురయ్యేటివి కావని ఇది కేవలం కాంగ్రెస్ రేవంత్ రెడ్డి తీసుకువచ్చిన కరువు మాత్రమే అని అన్నారు. గతంలోని కేసీఆర్ ప్రభుత్వం రైతాంగానికి 24 గంటల కరెంటు ఇవ్వడం జరిగిందని ప్రస్తుతం రేవంత్ రెడ్డి సర్కార్ కరెంటును ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు రోజురోజుకు తెలంగాణలో అభివృద్ధి జరుగుతుందా? రేవంత్ రెడ్డి పాలనలో రోజురోజుకు అభివృద్ధి కొంటుపడుతుందని అన్నారు. కరెంటును ఎట్ల ప్రొడక్షన్ చేయాలో, ఉన్న కరెంటును ఏవిధంగా రైతాంగానికి అందించాలో తెలియకపోవడం వలన ఈ పరిస్థితి దాపురించిందని రేవంత్ రెడ్డి సర్కారుపై మండిపడ్డారు. వెంటనే ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల పట్ల సోయి తెచ్చుకొని మల్లన్న సాగర్ కెనాల్ నుండి కూడ వెళ్లి వాగులోకి, కొండపోచమ్మ సాగర్ నుండి హల్దివావులోకి రామాయంపేట కెనాల్ లోకి సంగారెడ్డి కెనాల్ లోకి జగదేపూర్ కెనాల్ లోకి వెంటనే నీటిని విడుదల చేసి రైతుల పంటలను ఆదుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. ముఖ్యమంత్రికి, మంత్రులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు దమ్మొంటే అధికారులను వెంబడి వేసుకొని ఎండిపోతున్న రైతుల పంటలను పరిశీలించాలని వంటేరు ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు. రాబోయే వారం రోజులలో ఇదే పరిస్థితిలో ఇలానే కొనసాగితే మాత్రం కాంగ్రెస్ పార్టీ నాయకులను రైతులు తరిమి తరిమి కొడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ జెడ్పిటిసి పంగా మల్లేశం, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ ఎమ్మార్వో కార్యాలయాన్ని ప్రక్షాళన చేయాలి

-అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై సమగ్ర విచారణ జరిపి తక్షణమే చర్యలు తీసుకోవాలి

-భూ సమస్యలను పరిష్కరించాల్సిన రెవెన్యూ శాఖలో అవినీతి అక్రమాలు

-తాటికొండ రవి



సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఎమ్మార్వో కార్యాలయంలో రైతుల భూ సమస్యల పరిష్కారానికి సంబంధించి చోటుచేసుకుంటున్న పరిణామాలపై సమగ్ర విచారణ జరిపి, కార్యాలయాన్ని ప్రక్షాళన చేయాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్(యూ.ఎస్.ఎఫ్.ఐ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తాటికొండ రవి మాట్లాడుతూ, రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించుకోవడానికి రెవెన్యూ కార్యాలయాలకు వస్తుంటారని, వారి సమస్యలను సానుభూతితో విని చట్టపరంగా పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. అలాంటిది రైతుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అధికారుల తీరుపై విమర్శలు రావడం ఆందోళనకరమని పేర్కొన్నారు.గజ్వేల్ ఎమ్మార్వో కార్యాలయానికి సంబంధించి ఇలాంటి ఘటనలు రెండోసారి వెలుగులోకి రావడం చర్చనీయాంశంగా మారిందని, గతంలోనూ అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఏసిబి కి పట్టుబడినట్లు వార్తలు వచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. అయినప్పటికీ కార్యాలయ నిర్వహణలో మార్పులు కనిపించకపోవడంపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని కోరారు.రెవెన్యూ శాఖ ప్రధాన బాధ్యత రైతుల భూ సమస్యలను పరిష్కరించడం, భూ రికార్డుల్లో పారదర్శకతను పాటించడం, ప్రజలకు న్యాయం చేయడం అని తెలిపారు. కానీ, ఇలాంటి కార్యాలయాలపై అవినీతి ఆరోపణలు రావడం వల్ల రైతులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గజ్వేల్ ఎమ్మార్వో కార్యాలయంలో జరుగుతున్నట్లు వచ్చిన ఆరోపణలపై ఉన్నతాధికారులతో సమగ్ర విచారణ జరిపించాలి.విచారణలో అక్రమాలు నిర్ధారణ అయితే బాధ్యులైన అధికారులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి.రైతుల భూ సమస్యలను నిర్ణీత గడువులో పరిష్కరించేలా చర్యలు చేపట్టాలి.భూ రికార్డుల నిర్వహణలో పారదర్శకతను పెంచి, అవినీతికి తావులేని పరిపాలన అందించాలి. రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిశీలించాలన్నారు.రైతులకు న్యాయం జరగడం ప్రభుత్వ బాధ్యత అని, రెవెన్యూ కార్యాలయాలు ప్రజలకు సేవలందించే కేంద్రాలుగా పనిచేయాలని తాటికొండ రవి స్పష్టం చేశారు. గజ్వేల్ ఎమ్మార్వో కార్యాలయంలోని పరిస్థితులపై ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి రైతులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఆర్మూర్ మహాత్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో.....!



## జ్యోతిర్లింగా ఆశ్రమంలో గల హనుమాన్ ఆలయం ఆవరణలో 75వ స్వచ్ఛ భారత్....

నీలగిరి వార్తా

ఆర్మూర్ పట్టణంలోని దోబీ ఘాట్ వద్ద గల జ్యోతిర్లింగా ఆశ్రమంలో గల హనుమాన్ ఆలయం ఆవరణలో ఆదివారం స్వచ్ఛభారత్కార్యక్రమాన్ని నిర్వహించారు. హనుమాన్ ఆలయం ఆవరణలో ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలు, పిచ్చిమొక్కలు, చెత్త చెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. ఆలయ పూజారి మధుకర్ బాలాజీ మహారాజ్ మాట్లాడుతూ.. హనుమాన్ ఆలయంలో ఇలాంటి స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సంస్థను వారు అభినందించారు. ఆర్మూర్ మహాత్మ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సుంకె శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రతి ఆదివారం ఒక గంట నినాదంతో నిర్వహిస్తున్న స్వచ్ఛ కార్యక్రమంలో భాగంగా75వ ఆదివారం స్వచ్ఛభారత్ పూర్తయిన సందర్భంగా హనుమాన్ ఆలయం ఆవరణలో ఒక మొక్కను నాటడం జరిగిందన్నారు. గోమాతలకు శుభ్రం చేసి వాటికి పచ్చి గడ్డిని తినిపించడం జరిగింది అన్నారు. అనంతరం జ్యోతిర్లింగాల ఆశ్రమంలో ఉన్న హనుమాన్ దేవాలయం ఆవరణలో ఉన్న జ్యోతిర్లింగాలను శుభ్రం చేయడం జరిగింది అన్నారు.ఈకార్యక్రమంలో బి ప్రశాంత్, జర్నలిస్టు రమేష్,నూక్కల ఆదిత్య, డ్రైవింగ్ వేణు ,బట్టు సుమన్ ఖుషి వర్ధన్, సుంకె నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు శ్రీ సుంకె శ్రీనివాస్

# రైతును ఇంకా నువ్వు బతికే ఉన్నావా అని అవమానించిన ఎమ్మార్వో....

## గజ్వేల్ తహశీల్దార్ స్వామి సస్పెండ్.....

నీలగిరి వార్తా

సిద్దిపేట జిల్లా గజ్వేల్ తహశీల్దార్ స్వామిని సస్పెండ్ చేస్తూ కలెక్టర్ హైమావతి ఉత్తర్వులు జారీ..శనివారం ఓ రైతును ఉద్దేశించి తహశీల్దారు చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో స్పందించినష ప్రభుత్వం కలెక్టర్కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఆ మేరకు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్.



# అప్రకటిత విద్యుత్ కోతలపై రైతుల ఆగ్రహం....

## అడవి మామిడిపల్లి సబ్‌స్టేషన్ ముట్టడి..

## రహదారిపై బైఠాయించి నిరసన....

## రైతుల అరెస్టును తీవ్రంగా ఖండించిన మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి.....

నీలగిరి వార్తా



మాక్లూర్ మండలం లోపంటలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని, అప్రకటిత విద్యుత్ కోతలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని అడవి మామిడిపల్లి గ్రామ రైతులు ఆదివారం ఆందోళనకు దిగారు. విద్యుత్ కోతల కారణంగా పంటలకు సాగునీరు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేసిన రైతులు సబ్‌స్టేషన్‌ను ముట్టడించి తమ నిరసననుతెలియజేశారు.పంటలకు అవసరమైన సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చం ఏర్పడింది. దీంతో పోలీసులు ఆందోళన చేస్తున్న రైతులను అరెస్టు చేశారు.రైతుల అరెస్టుపై జీవన్ రెడ్డి ఆగ్రహం.అడవి మామిడిపల్లిలో విద్యుత్ కోతలకు వస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపిన రైతులను అరెస్టు చేయడం సరికాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టు చేసిన రైతులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించాలివ్యవసాయ రంగానికి విద్యుత్ ఎంతో కీలకమని, సరైన సమయంలో విద్యుత్ సరఫరా లేకపోతే పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని, అప్రకటిత విద్యుత్ కోతలను తక్షణమే నివారించాలని డిమాండ్ చేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం, సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు వెంటనే గుర్తించి పరిష్కరించాలని కోరారు.సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు రైతుల ఇబ్బందులను పట్టించుకోకుండా కాలయాపన చేయడం సరికాదని జీవన్ రెడ్డి పేర్కొంటూ, రైతుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతులకు నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడంతో పాటు అరెస్టు చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు.వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, రైతుల సమస్యల పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

# దేవి అలంకరణలో మెరిసిన చిన్నారి జ్ఞానిత గౌడ్....!

## దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారి వేషధారణలో ఆకట్టుకున్న కుంట జ్ఞానిత గౌడ్....

నీలగిరి వార్తా



ఆర్మూర్: నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ (కోటార్మూర్) ప్రాంతంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతోకొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా కోటార్మూర్‌కు చెందిన కుంట వర్ష--కిరణ్ గౌడ్ దంపతుల కుమార్తె కుంట జ్ఞానిత గౌడ్ చిన్నారి అమ్మవారి అలంకరణలో దర్శనమిచ్చి ఆకట్టుకుంది.దేవీ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో చిన్నారిని అమ్మవారి రూపంలో అందంగాఅలంకర్షించింది. అమ్మవారి వేషధారణలో చిన్నారి జ్ఞానిత గౌడ్ ముద్దులొలికే రూపం స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చిన్నారిని దేవి రూపంలో అలంకరించడం కుటుంబ సభ్యుల్లో ఆనందాన్ని నింపింది

# అట్టహాసంగా ప్రారంభమైన శ్రీ భద్రకాళి దేవి శరన్నవరాత్రులు మహోత్సవములు

**తొలి రోజు గణపతి పూజ బేరి పూజ, ధ్వరోహణం, బాల త్రిపుర సుందరిగా అలంకరణ.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో 2026 పరాభవ నామ సంవత్సర శ్రీ భద్రకాళీ దేవీ శరన్నవరాత్ర మహోత్సవములు అత్యంత వైభవోపేతంగా ప్రారంభింపబడ్డాయి. ఉదయం గం॥ 04-00లకు నిత్యాహ్నికం నిర్వర్తించిన పిమ్మట అర్చకులు అమ్మవారికి ఉత్సవానుజ్ఞ ప్రార్ధన జరిపారు. అమ్మవారు అనుగ్రహించిందన్న సూచన రాగానే గణపతి పూజ, పుణ్యాహవాచనం నిర్వహించిన పిమ్మట అమ్మవారికి పూర్ణాభిషేకం నిర్వహించారు. పంచామృతాలు, పంచోదకాలు, ఔషదులు, వృక్షపల్లవ కషాయాలు, సుగంధ ద్రవ్యాలు ఇత్యాది పలు విధములైన వస్తు సంభారములతో రెండు గంటల పాటు సాగిన ఈ అమ్మవారి అభిషేకం ఒక అమితమైన ఆనందాన్ని కలిగించింది. అనంతరం నవరాత్రులను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గౌ॥ శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఆలయానికి విచ్చేసిన ఎం.ఎల్.ఏ దంపతులకు ఆలయ ఈఓ రామల సునీత, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త డా॥ బి. శివసుబ్రహ్మణ్యం, ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. భేరీపూజ జరిపిన అనంతరం ఉత్సవాల ధ్వజారోహణం జరిపారు. అమ్మవారిని బాలాత్రిపుర సుందరిగా అలంకరించి ఆరాధించిన పిమ్మట నవరాత్ర యాగంలో మొదటి రోజుకు విహితమైన వరాహ పురాణాంతర్గత నవదుర్గా క్రమాన్ని అనుసరించి అమ్మవారికి ఉదయం శైలపుత్రీ క్రమంలోనూ సాయంకాలం బోధాయనోక్త వైదికాగమ సూత్రాన్ననుసరించి సాయంకాలం యోగనిద్రాదుర్గా క్రమంలో పూజారాధనలు జరిపి ఉ దయం అమ్మవారిని ఉదయం వృషభ వాహనం మీద సాయంకాలం మృగవాహనం మీద ఊరేగించారు. వృషభవాహన సేవ మీద ఊరేగుతున్న అమ్మవారిని దర్శించడం వలన చంచలత్వాన్ని వీడి మనస్సు సాధనలో నిమగ్నమై సాధకుడి సాధన నక్రమంగా సాగుతుందని భద్రకాళి శేషు తెలిపారు. అట్లే బాలాత్రిపురసుందరి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించిన భక్తులకు కుండలినీ శక్తి జాగృతమై సాధనకు ఆటంకం కలిగిస్తున్న అసురీ శక్తులను దూరం చేస్తుంది. కుండలినీ శక్తి జాగృతమైన సాధకులకు నకలార్ధసిద్ధి కలుగుతుంది. నవదుర్గలలో మొదటి అవతారమైన శైలపుత్రియొక్క మహిమలు, శక్తులు అనంతములు. మొదటి దినమున యోగులు ఉపాసన ద్వారా మనస్సును మూలాధార చక్రమున స్థిరపరుస్తారు. దీనితోటే వారి యోగ సాధనములు ఆరంభమౌతాయి. యోగనిద్రా దుర్గా ఆరాధన వల్ల మనిషికి అజాణజ్యము తొలగిపోయి కుండలినీ శక్తి జాగృతమౌతుంది. కుండలినీ శక్తి జాగృతమైన సాధకుడికి ఈ లోకంలో తిరుగుండదు. నవరాత్ర ఉత్సవమలలో ఆదివారం ఉభయదాతలైన ప్రముఖ పారిశ్రామికవేత్త బాసాని విశ్వప్రకాష్-శోభ దంపతులు, డా॥ బాసాని సాయివీక్షిత్ రాజ్- డా॥ నిహంతి దంపతులు, బాసాని కావ్యత్, విహాష్ రాజ్, హైదరాబాదు వాస్తవ్యులు దొంతుల కృష్ణారెడ్డి-సుధా దంపతులు, ప్రపుల్రాజ్ సింగ్, నీలం సింగ్, తోట కిరణ్ కుమార్-కీర్తి దంపతులకు పూజానంతరం మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. నవరాత్రులలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదపారాయణం మాన్యుసూక్త సహస్రావర్తన పురస్సర మారుతి యాగం, శతచండీ యాగం, మహారుద్రయాగం, గణేశ యాగం, సుదర్శన యాగం, సౌరయాగం, మహాలక్ష్మీయాగం, దశమహావిద్య యాగం, దుర్గా యాగం, సరస్వతీ యాగం నిర్వహించుటకు దాతలచే యాగ సంకల్పం చేయించి యాగములు ప్రారంభించారు. అనంతరం సాయంకాలం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతో అలరించాయి. ఈ రోజు అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో వరంగల్ జిల్లా కలెక్టర్ డా॥ సత్యశారదా దేవీ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.. పలువురు న్యాయమూర్తులు కూడా దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రతినిత్యం నిర్వహించే అన్నదానం గూర్చి హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీ పొన్నలూరి వెంకటసుబ్రహ్మణ్యం రాజ్యలక్ష్మి దంపతులు సుమారు 1,50,000/- ల వ్యయంతో వంట పాత్రలు ఖరీదు చేసి దేవస్థానమునకు ఈవో గారి సమక్షంలో అందజేయుట జరిగినది.





# అధిష్టానం ఆదేశా అనుసారంగా ఢిల్లీకి బయలుదేరిన.

**వరంగల్ డిసిసి ప్రెసిడెంట్ మహమ్మద్ అయూబ్.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఏ ఐ సి సి, టి.పి.సి.సి పిలుపుమేరకు ఢిల్లీ బయలుదేరిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ అయూబ్ నేడు ఢిల్లీలో రేపు అత్యవసర సమావేశం కై ప్రత్యేక పిలుపుమేరకు తెలంగాణలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రథసారథి మహేష్ కుమార్ నేతృత్వంలో తెలంగాణ మంత్రులు శాసనసభ్యులు శాసనమండలి సభ్యులు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శిలు అందరినీ కేసి వేణుగోపాల్ అత్యవసరంగా పిలవడం జరిగినది దీనిలో భాగంగా నేను ఢిల్లీ ప్రయాణమైన కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా నేతలు



# రంగసాయిపేట శ్రీ సాయి నగర్ కాలనీలో వైభవంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ నగరంలోని రంగసాయిపేట పరిధిలోని శ్రీ సాయి నగర్ కాలనీలో బతుకమ్మ వేడుకలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి మొదటి రోజు బతుకమ్మ వేడుకలకు తెలంగాణ తల్లి బొమ్మ దగ్గర కాలనీ సొసైటీ సభ్యులు తెలంగాణ తల్లి విగ్రహ వద్ద కొబ్బరికాయ కొట్టి ఉత్సవాలను ప్రారంభించారు. కాలనీ సొసైటీ సభ్యులు సకల ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకల్లో మహిళా సోదరీమణులు భారీ సంఖ్యలో హాజరై బతుకమ్మ పాటలతో ఆటలతో సంబరాలు జరుపుకున్నారు.






# భవానీ మాల స్వీకరించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇప్ప శ్రీనివాస్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

దుర్గమాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హౌసింగ్ బోర్డు కాలనీ లోని శ్రీ శారదామాత ఆలయంలో భవానీ మాల స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఇప్ప శ్రీనివాస్ మాట్లాడుతూ ఆ దుర్గమాత కృపాకటాక్షాలు అందరిపై వుండాలని,ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో సుబిక్షంగా వుండాలని కోరారు.ఈ విజయదశమి అందరిలో విజయాలు నింపాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామ్ రెడ్డి,గరిపల్లి శ్రీధర్, కృష్ణారెడ్డి,సుధీర్ రెడ్డి,విష్ణు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# బెల్లం అరుణ్‌ను సన్మానించిన బాల్క సుమన్.

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

సింగరేణి వర్క్ పీపుల్ స్పోర్ట్స్ కంపెనీ లెవల్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో ప్రథమ స్థానం సాధించారు మందమర్రి పట్టణం భగత్ సింగ్ నగర్ కు చెందిన యువ నాయకుడు బెల్లం అరుణ్. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయంలో ఆదివారం బెల్లం అరుణ్ ను బాల్క సుమన్ అభినందిస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాల్క మాట్లాడుతూ పార్టీ కోసం, యూనియన్ కోసం బెల్లం సోదరులు అశోక్, అరుణ్ లు మంచి సేవలు అందిస్తున్నారని అన్నారు. భగత్ సింగ్ నగర్ బస్తీ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అరుణ్ ముందు ఉంటాడని అన్నారు. అశోక్, అరుణ్ సోదరులు అన్ని రంగాల్లో ముందు ఉంటారని అనేక విజయాలు సాధించిన విషయాలను సుమన్ గుర్తుచేసుకున్నారు. రానున్న రోజుల్లో కోల్ ఇండియాలో జరిగే పోటీలో అరుణ్ విజయ ఢంకా మోగించాలని కోరారు. మందమర్రి పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యూనియన్ నాయకులు, యువ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని బెల్లం అరుణ్ కు శు భాకాంక్షలు తెలిపారు.



# శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు

**భక్తిశ్రద్ధలతో అమ్మవారి పూజలో పాల్గొన్న ఆలయ చైర్మన్ కొమ్ము నరసింహారావు దంపతులు.**

**ముదిగొండ, నీలగిరి వార్త, అక్టోబర్ 11.**

ముదిగొండ మండల పరిధిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో అమ్మవారి పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ కొమ్ము నరసింహారావు తన సతీమణి లక్ష్మితో కలిసి అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, గ్రామాలు సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని వారు ప్రార్థించారు.ఈ సందర్భంగా ఆలయంలో భక్తి వాతావరణం నెలకొంది. అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించడం ద్వారా మనసుకు ప్రశాంతత, ఆధ్యాత్మిక ఆనందం కలుగుతుందని భక్తులు విశ్వసిస్తారు. ఆలయ సంప్రదాయాలను కొనసాగిస్తూ, భక్తులకు ఆధ్యాత్మిక సేవలు అందించడంలో దేవస్థానం కృషి అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.



# దేవునిపల్లి స్కూల్ పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ సమ్మేళనం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001,2002 సంవత్సరానికి సంబంధించిన పూర్వ విద్యార్థులు సిల్వర్ జూబ్లీ నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకోవడం ద్వారా ఎంతోమంది టీచర్స్,డాక్టర్స్, నర్స్, ల్యాబ్ టెక్నికల్, వివిధ రంగాలలో అభివృద్ధి చెందడం జరిగిందని ఈ సందర్భంగా మాకు విద్యాబోధన నేర్పిన ఉపాధ్యాయులకు మా తరఫున ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో లింగం ,నర్సింలు, రామకృష్ణ, రాజు, మీసాల రవికుమార్, సురేష్, నరేష్, కృష్ణ స్వామి, రవి, రజిత, సరిత, కళావతి, జయంతి ,వరలక్ష్మి ,ప్రమీల పద్మ శ్యామల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# జిల్లాస్థాయి పాఠశాల చదరంగం పోటీలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

గజ్వేల్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా స్థాయి చదరంగం పోటీలు 11-10-2026 ఆదివారం నాడు ఎస్ పి ఆర్ హైస్కూల్ కామారెడ్డి లో నిర్వహించబడ్డాయి. పోటీలు ముఖ్యంగా విద్యార్థులలో ఉన్న మేధాశక్తిని వెలికి తీయడానికి ఎంతో దోహదపడతాయనిఈ పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరైన రంగ వెంకటేశ్వర్ గౌడ్ (ఈూూ), డాక్టర్ కె.పి.అనిల్ కుమార్ కామారెడ్డి అథ్లెటిక్ జనరల్ సెక్రెటరీ, అలాగే ఎస్ పి ఆర్ పాఠశాల కరస్పాండెంట్ కొమిరెడ్డి మారుతి చెప్పడం జరిగింది. ఈ పోటీలలో పాల్గొన్న 60 మంది విద్యార్థుల నుండి ఉత్తమ ప్రతిభ కనబరిచిన పదిమంది విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగింది. ఎంపికైన విద్యార్థులను అతిథులు షీల్డ్, మెడల్స్, సర్టిఫికెట్స్ తో సత్కరించారు.రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మొదటి పదిమంది విజేతల వివరాలు

1. డి.ధనుష్2. వై.హరి ఓం3. ఎస్. మని తేజ4. ఏ. అన్వేష్
5. ఎస్.మణికంఠ6. ఎస్.కె మహమ్మద్ అబేద్7. కె రిషికేష్8. టి శ్రేయస్9. ఎల్ లాస్య
10. పి నవనీత్ రెడ్డి




# అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి మండలాల్లో సెంటర్ లైటింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి: తాటి

**దుమ్ము ధూళితో ప్రజల తీవ్ర ఇబ్బందులు.. పనులు వేగవంతం చేయాలి**

**అన్నపురెడ్డిపల్లి,అక్టోబర్ 11, నిలగిరివార్త న్యూస్:-**



అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి మండల కేంద్రాల్లో చేపట్టిన సెంటర్ లైటింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని అశ్వారావుపేట మాజీ శాసనసభ్యుడు తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్,తాటి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో సెంటర్ లైటింగ్ పనులు పూర్తికాకపోవడంతో రహదారులపై దుమ్ము ధూళి పేరుకుపోయి ప్రజలు, వ్యాపారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అభివృద్ధి పనులు ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా, నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజల ఆరోగ్యం, రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా రహదారులపై దుమ్ము ధూళిని నియంత్రించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి మండలాల్లో పెండింగ్‌లో ఉన్న సెంటర్ లైటింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని తాటి వెంకటేశ్వర్లు కోరారు.

# బంగారమ్మ తల్లి సేవలో పత్తికొండ చంద్ర, జగన్నాథ్.. భక్తితో వెండి కానుక!

**దేవీ నవరాత్రుల వేళ అమ్మవారికి కిలో వెండి సమర్పణ**

**కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు.. గ్రామ ప్రజలకు అన్నదానం**

**పెద్దకడబూరు, అక్టోబర్ 11:**

దేవీ నవరాత్రుల పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్దకడబూరు మండలం బసులదొడ్డి గ్రామంలో కొలువుదీరిన శ్రీ బంగారమ్మ దేవికి పత్తికొండ చంద్ర, ఆయన కుమారుడు జగన్నాథ్ కుటుంబ సమేతంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఒక కిలో వెండిని సమర్పించారు. అమ్మవారిపై తమకున్న అపార భక్తిని చాటుకుంటూ నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామంలో ప్రత్యేకతను సంతరించుకుంది. భక్తి భావంతో అమ్మవారిని పూజించి, గ్రామ ప్రజలకు అన్నదానం నిర్వహించడం ఈ వేడుకలో మరో విశేషంగా నిలిచింది.అమ్మవారి సేవలో చంద్ర, జగన్నాథ్ కుటుంబం బసులదోడ్డీ గ్రామ ప్రజల ఆరాధ్య దైవమైన శ్రీ బంగారమ్మ తల్లికి దేవీ నవరాత్రుల సందర్భంగా పత్తికొండ చంద్ర, ఆయన కుమారుడు జగన్నాథ్ తమ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా అమ్మవారిని పూజించి, ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని ఒక కిలో వెండిని కానుకగా సమర్పించారు. అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.వెండి కానుకతో భక్తి.. అన్నదానంతో సేవాభావం! దైవభక్తికి సేవాభావాన్ని జోడిస్తూ పత్తికొండ చంద్ర, జగన్నాథ్ గ్రామ ప్రజల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తితో అమ్మవారికి వెండి సమర్పించడంతో పాటు ప్రజలకు అన్నప్రసాదం అందించడం ద్వారా ఆధ్యాత్మికతతో పాటు సేవా భావానికి ప్రాధాన్యతనిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.నవరాత్రుల వేళ గ్రామంలో ఆధ్యాత్మిక సందడి దేవీ నవరాత్రుల సందర్భంగా శ్రీ బంగారమ్మ



తల్లికి ప్రత్యేక పూజలు, వెండి సమర్పణ, అన్నదాన కార్యక్రమాలతో బస్సులదొడ్డి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తి, సంప్రదాయం, సేవాభావం కలగలిసిన ఈ కార్యక్రమం గ్రామ ప్రజల్లో ప్రత్యేక ఆసక్తిని కలిగించింది. బంగారమ్మ తల్లి కృపతో గ్రామం సుభిక్షంగా ఉండాలని,



ప్రజలందరికీ మంచి జరగాలని పత్తికొండ చంద్ర, జగన్నాథ్ కుటుంబ సభ్యులు ఆకాంక్షించారు.భక్తి మార్గంలో అమ్మవారికి వెండి కానుక.. ప్రజల కోసం అన్నదానం.. ఈ రెండు కార్యక్రమాలతో దేవీ నవరాత్రుల వేళ పత్తికొండ చంద్ర, జగన్నాథ్ కుటుంబం ప్రత్యేకంగా నిలిచింది.

# జనసేనలో గంట కృష్ణ నియామకంపై పునఃసమీక్షించాలంటూ ఇన్చార్జికి వినతి!

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్తగా గంట శివ రామకృష్ణ (అలియాస్ కృష్ణ) నియామకంపై తాళ్లపూడి మండల జనసేన నాయకులు కార్యకర్తలు జనసేన కొవ్వూరు నియోజవర్గ ఇన్చార్జి టీవీ రామారావుకు ఆదివారం కొవ్వూరుపార్టీ కార్యాలయంలో. వినతి పత్రం అందజేశారు. సమన్వయకర్తగా నియమితులైన గంట శివ రామకృష్ణపై ఆత్మకూరు, పోలవరం తదితర పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదై ఉన్నాయని మరియు పలు ఆరోపణలు ఆయనపై ఉన్నాయని జనసైనికులు పేర్కొన్నారు. ఈ కేసుల నేపథ్యంలో పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని గతంలో జిల్లా పార్టీ అధ్యక్షులు ఆదేశించినట్లు లేఖలో గుర్తుచేశారు. ఎలాంటి స్పష్టమైన క్లియరెన్స్ ఉత్తర్వులు రాకముందే, అనేక ఆరోపణలు ఉన్న వ్యక్తిని పార్టీ సమన్వయ కమిటీలో నియమించడంపై జనసైనికులు ఆందోళన వ్యక్తం చేస్తూ, ఈ నియామకంపై పునఃసమీక్ష చేసి తగిన నిర్ణయం తీసుకోవాలని టీవీ రామారావుని కోరారు . ఈ కార్యక్రమంలో సిద్ది రామకృష్ణ చెవ్వూరి రాము ఐతం మణికంఠ రాగు వీర రాఘవులువిత్తం నాని, తైలం బాబ్జి జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.




# అన్నదేవరపేట శ్రీ వేగులమ్మ తల్లి ఆలయంలో ఘనంగా 18వ దసరా మహోత్సవాలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామ దేవత శ్రీ వేగులమ్మ తల్లి 18వ దసరా మహోత్సవాలు అత్యంత వైభవంగా ఆదివారం ప్రారంభమయ్యాయి. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరుతున్నారు.అన్నదేవరపేట గ్రామ దేవత శ్రీ వేగులమ్మ తల్లి ఆలయంలో అత్యంత వైభవంగా జరుగుతున్న ఈ 18వ దసరా మహోత్సవాలు పెద్దింటి శ్యామ్ ఆధ్వర్యంలో పకడ్బందీగా కొనసాగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా అక్టోబర్ 14, 2026న మహాచండి యాగం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతుంది. అక్టోబర్ 16, 2026న భక్తుల సౌకర్యార్థం సామూహిక సరస్వతి దేవి పూజలు మరియు సామూహిక కుంకుమ పూజలు ప్రత్యేకంగా జరుపబడతాయి. అక్టోబర్ 18, 2026న అమ్మవారి మహిమలను తెలిపే దుర్గమ్మ అమ్మవారి కథా ప్రవచనం ఉంటుంది. దసరా మహోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన భారీ ఊరేగింపు అక్టోబర్ 21, 2026న కన్నుల పండువగా నిర్వహించబడుతుంది. చివరగా, అక్టోబర్ 23, 2026న సర్వసమాజ శ్రేయస్సును కోరుతూ భారీ అన్నసమారాధన కార్యక్రమం ఘనంగా జరుపబడుతుంది. ఆలయ కమిటీ నిర్వాహకులు తెలియజేశారు



# సిఈసి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి: బచ్చు బుజ్జిబాబు డిమాండ్

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



కొవ్వూరుకేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని, రాష్ట్రంలో సాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను రద్దు చేయాలని కొవ్వూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బచ్చు బుజ్జిబాబు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన కొవ్వూరులో ఓ ప్రకటన విడుదలచేశారు. ఆంధ్రప్రదేశ్ లో నిబంధనలకు విరుద్ధంగా దళితులు, మైనారిటీలు, మరియు గిరిజనుల ఓట్లను లక్షల సంఖ్యలో తొలగిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో దురుద్దేశపూర్వకంగా చేపడుతున్న ఈ ప్రక్రియ వల్ల ప్రజాస్వామ్యానికి తీవ్ర విఘాతం కలుగుతోందని, దేశంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరి ఓటును కాపాడటమే కాంగ్రెస్ పార్టీ ముఖ్య ధ్యేయమని స్పష్టం చేశారు. ఎన్నికల కమిషన్ స్వతంత్రతను కాపాడేందుకు దాని నియామక బాధ్యతను ప్రధానమంత్రి, ప్రతిపక్ష నేత, మరియు సుప్రీంకోర్టు న్యాయమూర్తితో కూడిన త్రైసభ్య కమిటీకే అప్పగించాలని కోరారు.కేంద్రంలో మోడీ, అమిత్ షాల నిర్ణయాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీలు నిరంతరం పోరాడుతున్నారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్లో అధికారం అనుభవిస్తున్న టిడిపి, జనసేన పార్టీలతో పాటు వైకాపా వంటి ప్రాంతీయ పార్టీలు కేంద్ర ప్రభుత్వ అరెస్టులు, కేసుల భయంతో మౌనంగా ఉండటం విచారకరమని విమర్శించారు. జ్ఞానేష్ కుమార్ను సిఈసి పదవి నుంచి తొలగించే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని ఆయన హెచ్చరించారు.

# స్థల పరిష్కార మార్గాన్ని రాజకీయం చేయొద్దు: ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు వినోద్

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్ళపూడి మండలం, తాళ్ళపూడి పంచాయతీ ఎదురుగా ఉన్న భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహం తొలగింపు విషయంలో అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, స్థల యజమాని, గ్రామస్తులు, రైతులు, స్థానిక శాసనసభ్యులు జోక్యంతో విగ్రహాన్ని తొలగించకుండా మధ్యేమార్గంగా పరిష్కరిస్తున్న విషయాన్నీ రాజకీయం చేయొద్దని జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గెడ్డం వినోద్ మాదిగ తెలిపారు. నిరూపయోయంగా ఉన్న మార్కెట్ యార్డ్ షెడ్ మళ్ళీ రైతులకు ఉపయోగపడేలా తీర్చిదిద్దుతారని తెలిపారు. జాతీయ నాయకుడి విగ్రహ విషయంలో రాజకీయాలు తగవని తెలిపారు. విగ్రహం ఉంచడంలో గ్రామ మాదిగలు కష్టపడినప్పుడు, కోర్టుల చుట్టూ తిరిగినప్పుడు ఇప్పుడు మాట్లాడుతున్న రాజకీయనాయకులు అప్పుడు ఏం చేసారని ప్రశ్నించారు. విగ్రహాన్ని తొలగించకుండా దళితుల మనోభావాలు, ఆత్మగౌరవం కాపాడే ప్రక్రియే ఇక్కడ జరుగుతుందని దీనికి అడ్డు రావొద్దని, అడ్డు వస్తే ఎమ్మార్పీఎస్ ఉద్యమిస్తుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సిర్ర కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ కొవ్వూరు నియోజకవర్గం ఇంచార్జ్ ముప్పిడి దానియేలు, తాళ్లపూడి మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు కొడమంచిలి బాబి, ఎమ్మార్పిఎస్ నాయకులు నాగేంద్ర, వీరబాబు, మల్లిపూడి రాజేష్, స్థానిక గ్రామస్తులు కొండ్రు రామయ్య, చదలవాడ రమణ, రాచర్ల నవీన్, కొడమంచిలి విజయ్, చదలవాడ పోసియ్య తదితరులు పాల్గొన్నారు.



# బీసీల రాజకీయ సాధికారతకు టీడీపీ కట్టుబడి ఉంది: ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు బీసీలకు రాజకీయంగా సముచిత ప్రాధాన్యత కల్పించడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు. కొవ్వూరు టీడీపీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి బీసీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం టికెట్లు కేటాయించేందుకు పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. గతంలోనూ బీసీల అభ్యున్నతి, రాజకీయ సాధికారత కోసం టీడీపీ ప్రభుత్వం రిజర్వేషన్లు అమలు చేసిందని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీసీ నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలతో విస్తృత సమావేశాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ చాగల్లు మండల అధ్యక్షుడు చిటికెన చిన పెంటారావు, కొవ్వూరు పట్టణ అధ్యక్షుడు అర్జిల్లి రామకృష్ణ, పార్టీ బీసీ నియోజకవర్గ అధ్యక్షుడు కాగిత రఘు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెరుమాళ్ళ సత్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ లు, ఇతర స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మీసేవ, ఏపీ సేవ పోర్టల్లను నిలిపివేసిన సేవలను వెంటనే పునరుద్ధరించాలని టిడిపి ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి కి వినతి పత్రం అందజేసిన..మీ సేవ నిర్వాహకులు

**మంత్రాలయం అక్టోబర్ 11 నీలగిరి వార్త**

మంత్రాలయం మండల పరిధిలో గల మాధవరం గ్రామంలో టిడిపి ఇన్చార్జ్ కార్యాలయంలో మీసేవ, ఏపీ సేవ పోర్టల్లలో కులం, ఆదాయ ధృవీకరణ పత్రాల రీ-ఇష్యూ, పట్టాదార్ పాస్‌బుక్ రీప్రింట్, వాటర్ టాక్స్ మరియు సి డిఎంఏ జనన,మరణ సేవలను నిలిపివేయడంపై మీసేవ నిర్వాహకుల సమైక్య సంక్షేమ సంఘం ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సేవలను వెంటనే పునరుద్ధరించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ మంత్రాలయం టిడిపి ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి కి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మీసేవ సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో స్మార్ట్‌ఫోన్లు, సాంకేతిక పరిజ్ఞానం లేని సామాన్య ప్రజలు అపరిచిత ఆన్‌లైన్ లింక్‌ల ద్వారా సైబర్ మోసాల బారిన పడుతున్నారని తెలిపారు.అలాగే రీ,ఇష్యూ సేవలు నిలిచిపోవడంతో ప్రధాన ఆదాయం కోల్పోయి వేలాది మీసేవ నిర్వాహక కుటుంబాలు వీధిన పడ్డామన్నారునీ,కావున ప్రజల భద్రతను నిర్వాహకుల ఉపాధిని దృష్టిలో ఉంచుకుని




మన మిత్ర తో పాటుగా మీసేవ, ఏపీ సేవ పోర్టల్లలోనూ అన్ని నిలిపివేసిన సేవలను పునరుద్ధరించేలా ప్రభుత్వ పెద్దలతో మాట్లాడే సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మీసేవ నిర్వాహకులతో రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ కచ్చితంగా మీ ప్రతిపాదనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ కు పంపించి మీసేవ నిర్వాహకులకు తగు న్యాయం చేస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మీసేవ నిర్వాహకులు పాల్గొన్నారు.కోసిగి జిల్లాని నాగరాజు వెంకటేష్ అయ్యప్ప కౌతాళం మంజునాథ్ నరసప్ప పకీరప్ప శ్రీనివాసులు మంత్రాలయం రాజు రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడు సిరిగల లక్ష్మీ నరసింహులుకు ఘన సన్మానం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం సందర్భంగా నిర్వహించిన విజయోత్సవ సభలో జిల్లా పద్మశాలి సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన సిరిగల లక్ష్మీ నరసింహులు ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు సిరిగల లక్ష్మీ నరసింహులు కి శుభాకాంక్షలు తెలియజేస్తూ, పద్మశాలి సంఘం అభివృద్ధికి, సంఘ సభ్యుల ఐక్యతకు, సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణకు నూతన కార్యవర్గం కృషి చేయాలని ఆకాంక్షించారు.ప్రమాణ స్వీకార మహోత్సవం, విజయోత్సవ సభలో, కామారెడ్డి పట్టణ పద్మశాలి అధ్యక్షులు సబ్బాని హరికృష్ణ,కామారెడ్డి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు మున్సిపల్ కౌన్సిలర్ గడ్డమీది మహేష్,డిసిసి ఉపాధ్యక్షులు పంపరి లక్ష్మణ్,మాజీ కౌన్సిలర్ పంపరి శ్రీనివాస్,సంఘ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో దుర్గామాత ఉత్సవాల్లో పాల్గొన్న.

ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

16వ డివిజన్ పరిధిలోని కీర్తినగర్‌లో ఉన్న శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో నిర్వహించిన దుర్గామాత ఉత్సవ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, దుర్గామాత ఆశీస్సులు పొందారు. అనంతరం శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.



## లోహిత గ్రామం లో అన్యా క్రాంతంగా ప్రభుత్వ భూమి లో చెట్ల నరికివేత

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



లోహిత గ్రామం, సంగెశీ మండలం వరంగల్ జిల్లా పరిధిలో కొందరు రైతులు అన్యాక్రాంతం గా సదరు సర్వే నెంబర్ 231 లో గల 84 ఎకరాల 29 గుంటలలోగల వేప, తుమ్మ చెట్లను అనుమతి లేకుండా తమకు నక్ష బాట వున్నామళ్ళీ జేసీబీ సహాయం తో నరికి వేసిన సంఘటన జరిగింది,ప్రభుత్వం కు తహసీల్దార్ కు కార్యదర్శి కీ ఎవ్వరికి సమాచారం ఇవ్వకుండా తమ స్వలాభం కోసం నరికి వేశారు, ఈ విషయాన్నీ చెరుకు రాజు అనే స్థానిక రైతు తహసీల్దార్, కార్యదర్శి సర్పంచ్, అటవీ శాఖ ల అధికారులకు ఫోన్ లో వాట్సప్ ద్వారా ఫోటో లతో సహా సమాచారం ఇచ్చారు, సదరు సర్వే నెంబర్ లో చెరుకు యాదగిరి అనే రైతు సదరు చెట్లు అన్యాయంగా నరికిన రైతుల పక్షాన ఉండి, వాళ్లు చెట్లు నరికిన భూమి నాదే నని ఫారెస్ట్ శాఖ అధికారులను తప్పు దోవ పట్టించి 5,000/- రూపాయలు జరిమానా కట్టారు, కానీ చెరుకు రాజు తెలియజెశే విషయమేమనగా అది కేవలం 231 సర్వే నెంబర్ లో గల ప్రభుత్వం యొక్క భూమి అని, వాళ్లు అన్యాయంగా చెట్లు నరికి వేసి ప్రభుత్వం ను మోసం చేస్తున్నారని, చెరుకు యాదగిరి కీ సంబందించిన భూమి కాదని గట్టిగా నొక్కి చెప్పారు , ప్రభుత్వాన్ని, అధికారులను మోసం చేసే ధోరణి లో చెరుకు యాదగిరి, సదరు చెట్లు నరికిన రైతులపై ప్రభుత్వ పరంగా కేసు నమోదు చేసి చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని చెరుకు రాజు కోరుకుంటున్నాడు, ఈ విషయాన్ని వరంగల్ జిల్లా కలెక్టర్ ద్రుష్టి కీ కూడా తను తీసుకెళ్తానని ఈ సందర్భంగా చెరుకు రాజు పత్రిక ముఖంగా తెలియజేశారు.

## పూలవనంలో చిగురించిన ఆశల బతుకమ్మ

--- ఖమ్మంలో తలసేమియా చిన్నారుల హృదయాలను హత్తుకునే వేడుకలు!

--- రక్తదాతలే మా ప్రాణదాతలు.. బంగారు బతుకునివ్వమ్మా గౌరమ్మ!

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 11 :

"బతుకమ్మా.బతుకమ్మ ఉయ్యాలో.బంగారు బతుకు ఇవ్వమ్మా.ఉయ్యాలో!" ఆ పసి గొంతుకల నుంచి వెలువడిన ఈ ఆర్తనాదం, ఆనంద కేకలు ఆ ప్రాంగణాన్ని ఒక దివ్యమైన పూల వనంగా మార్చేశాయి. రోజూ మందు బిళ్లలు, సూదిమందుల నడుమ పోరాడే ఆ చిన్నారి ప్రాణాలు, తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీకైన బతుకమ్మ పండుగ వేళ ఒక్కసారిగా ఉత్సాహంతో ఉప్పొంగాయి.సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వైరా రోడ్డులోని రితన్య ఆసుపత్రి ప్రాంగణం ఆదివారం నాడు సరికొత్త శోభను సంతరించుకుంది. తలసేమియా మహమ్మారితో పోరాడుతున్న చిన్నారులు తమ తల్లిదండ్రులతో కలిసి స్వయంగా రంగురంగుల పూలను సేకరించారు. తమ చిన్నారి చేతులతోనే ఎంతో శ్రద్ధగా, భక్తిశ్రద్ధలతో ఒక భారీ బతుకమ్మను తీర్చిదిద్దారు. సాంప్రదాయ దుస్తుల్లో ముద్దుముద్దుగా తయారై వచ్చిన ఆ చిన్నారుల ముఖాల్లోని చిరునవ్వులు అందరినీ కంటతడి పెట్టించాయి. గౌరమ్మకు, బతుకమ్మకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం, వారు వలయాకారంగా తిరుగుతూ ఆడిపాడిన తీరు అందరి హృదయాలను హత్తుకుంది. ఈ వేడుకల్లో చిన్నారులు చేసిన వేడుక కేవలం ఆటపాటలకే పరిమితం కాలేదు; తమకు ప్రతి నెలా ప్రాణం పోస్తున్న రక్తదాతలను తలుచుకుంటూ వారు భావోద్వేగానికి గురయ్యారు. "మాకు పునర్జన్మ ఇస్తున్న రక్తదాతలను, దేవుళ్లా ఆదుకుంటున్న మనుషులను ఎల్లప్పుడూ చల్లగా చూడమ్మా గౌరమ్మ" అంటూ ఆ చిన్నారులు వేడుకున్న తీరు అక్కడి వారందరి గొంతుకలను మూగబోయేలా చేసింది. ఈ మానవీయ వేడుకల్లో ప్రముఖ వైద్యులు డాక్టర్ డి. నారాయణమూర్తి, సంస్థ ఫౌండర్ అనిత, సంస్థ బాధ్యులు ప్రొద్దుటూరి పావని, పి. ఉదయభాస్కర్, పి. రవిచందర్ తదితరులు పాల్గొని చిన్నారులతో పాటు బతుకమ్మ ఆటలాడి, వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపారు. పూల పండుగ తెచ్చిన ఈ సంతోషం ఆ చిన్నారుల జీవితాల్లో చిరకాలం నిలవాలని ప్రతి ఒక్కరూ ఆకాంక్షించారు.




## వైష్ణవి పురస్కారాలు అందించిన

గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి, దరిపెల్లి సంపత్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఆదివారం శివనగర్ లోని శ్రీ వైష్ణవి సంఘం వరంగల్ ప్రతిభ పుష్కరాలను సభ అధ్యక్షులు వెలుగులేటి సేనాచార్యులు వహించగా అతిథులుగా గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి శ్రీమాన్ దరఖాశయం కటూరి ఇందుమతి కందల కృష్ణమాచార్యులు రాష్ట్ర వైష్ణవ సంఘ ఉపాధ్యక్షులు దరిపెల్లి సంపత్ వెంకటరమణ తో పాటు శ్రీ వైష్ణవి సభ్యులు కాటూరి శ్రవణ్ కుమార్ హరిత లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అతిథుల చేత వైష్ణవ పురస్కార విద్యార్థులకు నగదు తోపాటు శాల్వా షీల్డ్ అందించారు రాజనాల శ్రీహరి దరిపల్లి సంపత్ మాట్లాడుతూ అయోధ్య విగ్రహాలను ఐదువేల విగ్రహాలు ను రామానుజ చార్యులు నాలుగేళ్ల విగ్రహాలను భక్తులకు తెలంగాణలో ఉన్న ప్రజలందరికీ అందజేశారు విద్యార్థులు కష్టపడి చదివి వైష్ణవ కులానికి మంచి పేరు తేవాలని పిల్లలు విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించి మంచి పేరు తెచ్చుకొని తల్లిదండ్రుల ఆశయాలను కొనసాగించాలని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి వైష్ణవ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దరిపెల్లి సంపత్ పాల్గొన్నారు.




## మొండి బకాయిదారులకు నోటీసులు ఇచ్చేందుకు తీర్మానం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

అభ్యుదయ పరపతి సంఘం పాలకవర్గం సమావేశం సంఘం కార్యాలయంలో అధ్యక్షులు పి మహిపాల్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో మొండి బకాయిదారులైన శ్రీమతి లలిత పెద్దపెల్లి విజయ్ కుమార్,స్వర్ణలత రితేష్ , భాగ్య లకు నోటీసులను పాలకవర్గ సభ్యులు స్వయంగా వారి ఇంటికి వెళ్లి ఇవ్వడానికి తీర్మానించారు. బంగారు సదానందం కోశాధికారి ఆకస్మికంగా గైర్హాజరైనందున ఈనెల వసూలైన పొదుపు, లోను,వడ్డీ, బ్యాంకు నందు జమ చేసిన డబ్బుల వివరములు ఒక వారంలోగా ఇవ్వాలని తీర్మానించ నైనది. పరపతి సంఘం సభ్యులు వడ్డెబోయిన సత్యనారాయణ సబ్ ఇన్స్పెక్టర్ గా పనిచేయుచు గత నెలలో ములుగు జిల్లా నుండి పదవి విరమణ పొందినందున సంఘం బాధ్యతగా వారిని ఆదివారం సమావేశమునకు పిలిపించి ఘనంగా సత్కరించడమైనది. విధి నిర్వహణలో వారు చేసిన సేవలు గుర్తు చేయడమైనది. సత్యనారాయణ పరపతి సంఘానికి ఎల్లవేళలా అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గరిగే నరేంద్ర పాల్, కార్యదర్శి పి శ్రీకాంత్,డైరెక్టర్లు జి కిషన్, యం రాజేందర్,ఎన్ సదానందం, సరిత, ఉమేశ్వరి, ఇతర సభ్యులు పాల్గొన్నారు.




## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నగరంలోని కరీమాబాద్ బొమ్మల గుడి గోశాలలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమావాస్య భోజనాలు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా దాతలుగా అయిత మురళీధర్, మోతే నీలకంఠం, కల్లూరి నిరంజన్, స్వీటు దాతగా మునిగేటి రమేష్, వ్యవహరించగా దాదాపుగా 200 మంది బాటసారు లకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ కమిటీ సభ్యులు, గోశాల కమిటీ సభ్యులు, బాటసారులు, పాల్గొని గోవులను పూజించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం అమ్మ ఫౌండేషన్ ఫౌండర్, చైర్మన్ మురళీధర్ మాట్లాడుతూ అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న అని,ఇందుకు ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రుల పేరు పై అన్నదానం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో కమిటీ సభ్యులు బత్తుల వెంకన్న,మోతే నీలకంఠం, గౌడ పాండురంగ ,మిట్ట నర్సింగ్ గౌడ్ , కల్లూరి నిరంజన్ , బాదం సతీష్ , బాదం రవి , సంతోష్ , గోశాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంపై అమ్మవారి కరుణ ఉండాలి

నర్సంపేట్ రోడ్ లోని కనకదుర్గ ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించిన .

మాజీ మంత్రి తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ ప్రజలపై అమ్మవారి కరుణ ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మాజీ మంత్రి, వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే కొండా సురేఖ అన్నారు. ఆదివారం వరంగల్ నర్సంపేట రోడ్ లోని శ్రీ కనకదుర్గ ఆలయంలో శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను జ్యోతి ప్రజ్వలన చేసి కొండా సురేఖ ప్రారంభించారు. అంతకుముందు ఆలయానికి వచ్చిన ఆమెకు మేల వాయిద్యాలతో అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయంలో కొండా సురేఖ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, ఆలయ కమిటీ అధ్యక్షులు మీసాల ప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కొండా సురేఖ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి నిధులు రావాలని, కనకదుర్గ దేవి కరుణ రాష్ట్రం పై ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయన్నారు. రాష్ట్రంలోనే బతుకమ్మ వరంగల్ లోనే వైభవంగా ఆడుతారని చెప్పారు. పువ్వులను పూజించే పండుగ అని పేర్కొన్నారు. దేవీ నవరాత్రి ఉత్సవాలు కూడా ప్రారంభమయ్యాయన్నారు. పది రోజులు అమ్మవారు ఒక్కో అవతారంలో దర్శనమిస్తారని తెలిపారు. అమ్మవారి ఆగమనం పేరిట పెద్ద ఎత్తున భక్తులు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. నిష్టతో అమ్మవారిని కొలుస్తారని అన్నారు. అమ్మవారి అవతారలపై ప్రత్యేక కథలు ఉన్నాయని తెలిపారు. పూర్వం రాక్షసులు దేవతలపై దాడులు చేసినప్పుడు అమ్మవారు అవతరించారని పేర్కొన్నారు. రాక్షస సంహారం చేసి దేవతలను కాపాడారని చెప్పారు. నవరాత్రులు జీవితాల్లో వెలుగును నింపాలని అన్నారు. కోట గండి మైసమ్మ వద్ద కూడా నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయని చెప్పారు. పిల్లలకు మంచి చదువు, ప్రజలకు సంపద రావాలని అమ్మవారిని వేడున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు గోపాల నవీన్ రాజ్, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కనకదుర్గ ఆలయ కమిటీ సభ్యులు భక్తులు భవాని స్వాములు, తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 16న పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలి

పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు తిర్మల్ ఆనంద్

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 11 :

ఈనెల 16న నిర్వహించనున్న యస్ఆర్ ఏబిజీయన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థుల 2వ అపూర్వ సమ్మేళనం ఏర్పాట్లు పూర్తి అయినట్లు కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నల్లమోతు తిరుమలరావు, వి.ఆనంద్ తెలిపారు. ఆదివారం ఖమ్మంలో జరిగిన కార్యవర్గం సమావేశ తీర్మానాలు, వివరాలు పత్రికలకు తెలియజేశారు. యస్ఆర్ఏబిజీయన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థులు అందరినీ ఈకార్యక్రమానికి ఆహ్వానం పలికారు. సమావేశ ప్రారంభంలో ఇటీవల మరణించిన కళాశాల పూర్వ విద్యార్థులకు సంతాపం తెలియజేస్తూ తీర్మానం ఉంటుదన్నారు. సమావేశంలో వివిధ రంగాల్లో రాణించిన 25మంది పూర్వ విద్యార్థులను ఘనంగా సన్మానం చేయడంతో పాటు, వారి సందేశాలు తింటాయన్నారు. అనంతరం సీనియర్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సందేశాలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని వెల్లడించారు. కార్యక్రమంకు ప్రతి పూర్వ విద్యార్థి హాజరై జయప్రదం చేయాలని కోరారు. యస్ఆర్ బిజీయన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం కళాశాల పూర్వ విద్యార్థులకు పిలుపు నిచ్చింది. ఈకార్యవర్గ సమావేశంలో అలేటి.శ్రీనివాస్, ఇస్మాయిల్, యస్.మణిభూషణాచారి, కట్టెకోల చిన నరసయ్య , సుదర్శన్, నాళ్ళ బానూచందర్ తదితరులు పాల్గొన్నారు.



# రొటీన్ సినిమాలకు చెక్ పెట్టి కొత్త ప్రయోగాలు చేస్తున్న కిరణ్ అబ్బవరం!

యువ నటుడిగా టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న కిరణ్ అబ్బవరం ఇప్పుడు జోరు పెంచారు. వైవిధ్యభరితమైన కథలతో ప్రేక్షకులను అలరిస్తున్న ఆయన, తాజాగా తన అప్‌కమింగ్ ప్రాజెక్టులకు సంబంధించి ఎన్నో ఆసక్తికరమైన విశేషాలను పంచుకున్నారు. ఒకవైపు కమర్షియల్ హంగులతో పాటు, మరోవైపు సరికొత్త జోనర్లలో నటిస్తూ తన కెరీర్‌ను పరుగులు పెట్టిస్తున్నారు.గతంలో వచ్చిన 'మీటర్' సినిమా ఫ్లాప్ కావడం తనకెంతో నేర్పించిందని, రొటీన్ కథలను ప్రేక్షకులు ఆదరించరనే సత్యాన్ని ఆ సినిమా ద్వారా గ్రహించానని కిరణ్ ఓపెన్‌గా చెప్పారు. ఇకపై ప్రతి విషయంలోనూ ఆత్మవిమర్శ చేసుకుంటూ ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే ఆయన స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'రియాలిటీ' మధ్యతరగతి యువకులు పెళ్లి విషయంలో ఎదుర్కొనే ఒత్తిళ్లు, తక్కువ బడ్జెట్‌లో వివాహం చేసుకోవాలనుకునే కుర్రాడి కష్టాల ఆధారంగా ఈ సినిమా వినోదాత్మకంగా రానుంది. డిసెంబర్ 25న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.కేవలం సినిమాలకే పరిమితం కాకుండా డిజిటల్ వరల్డ్‌లోకి కూడా అడుగుపెడుతున్నారు కిరణ్. 'డియర్ కామ్రేడ్' ఫేమ్ భరత్ కమ్మ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'గువ్వల చెరువు ఘాట్' అనే వెబ్ సిరీస్‌తో ఆయన ఓటీటీలోకి ఎంట్రీ ఇస్తున్నారు. 1980ల నాటి రాజకీయ నేపథ్యంతో ఎనిమిది ఎపిసోడ్లుగా రూపొందుతున్న ఈ సిరీస్‌లో ఆయన జర్నలిస్ట్‌గా కీలక పాత్ర పోషిస్తున్నారు.ఇక భారీ చిత్రాల విషయానికొస్తే.. 'కాంతార: చాప్టర్-1'కి పని చేసిన శ్రీకాంత్ పుప్పాల డైరెక్షన్‌లో 'ఇంద్రపుత్ర' సినిమా చేస్తున్నారు. ఇది పీరియాడిక్ డ్రామా కాదని, కేవలం తొలి 15 నిమిషాలు మాత్రమే మైథలాజికల్ టచ్ ఉండే నేటి తరపు కథ అని ఆయన క్లారిటీ ఇచ్చేశారు. అలాగే తనే స్వయంగా నిర్మాతగా వ్యవహరిస్తున్న 'హతః'అనే హారర్ థ్రిల్లర్ సినిమా ప్రేక్షకులను సీట్ల అంచున కూర్చోబెట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మొత్తానికి వైవిధ్యమైన కథలతో కిరణ్ అబ్బవరం చేస్తున్న ఈ కొత్త ప్రయోగాలు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి.



# విజయ్ దేవరకొండ ఫ్యాన్స్‌కు బిగ్ షాక్.. 'రణబాలి' డబ్బింగ్ వెర్షన్స్ విడుదల వాయిదా!



టాలీవుడ్ సెన్సేషనల్ హీరో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'రణబాలి' కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పెళ్లి తర్వాత ఈ క్రేజీ కాంబో తెరపైకి వస్తుండటం, అటు 'టాక్సీవాలా' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత రాహుల్ సాంకృత్యాన్ -- విజయ్ కాంబినేషన్ రిపీట్ అవుతుండటంతో ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే అనుకున్న తేదీ ప్రకారం ఈ సినిమా అక్టోబర్ 16న దసరా కానుకగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలకు సిద్ధమవుతోంది.అయితే, ఓవర్సీస్ మార్కెట్లోని ప్రేక్షకులకు, ముఖ్యంగా నాన్-తెలుగు విజయ్ ఫ్యాన్స్‌కు మేకర్స్ నుంచి నిరాశ కలిగించే అప్‌డేట్ అందింది. ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్ల సమాచారం ప్రకారం.. అక్టోబర్ 16న విడుదల రోజున విదేశాల్లో కేవలం ఒరిజినల్ తెలుగు వెర్షన్ మాత్రమే ప్రదర్శించబడుతుంది. ఇతర భాషల డబ్బింగ్ వెర్షన్‌లకు సంబంధించిన కంటెంట్ సిద్ధం చేయడంలో ఏర్పడిన ఆలస్యం కారణంగా, వాటి రిలీజ్‌ను అక్టోబర్ 23కి వాయిదా వేశారు.మరోవైపు, ఓవర్సీస్ మార్కెట్‌లో ఈ సినిమాకు సంబంధించి అడ్వాన్స్ బుకింగ్స్ జోరుగా సాగుతున్నాయి. ప్రముఖ థియేటర్ చైన్‌లలో ఇప్పటికే టిక్కెట్ల అమ్మకాలు ప్రారంభం కాగా, కేవలం ప్రీ-సేల్స్ ద్వారానే సినిమా 50 వేల డాలర్ల మార్కును దాటడం విశేషం. రాబోయే రోజుల్లో ప్రీమియర్ కలెక్షన్స్ ఏ స్థాయిలో ఉంటాయనేది ఆసక్తికరంగా మారింది. ప్రముఖ సంగీత ద్వయం అజయ్-అతుల్ అద్భుతమైన బాణీలు అందిస్తున్న ఈ భారీ పీరియాడిక్ యాక్షన్ డ్రామా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో వేచి చూడాలి.

# రెండో ప్రెగ్నెన్సీ జోష్..

## వెకేషన్ ఫొటోలతో మెరిసిపోతున్న కియారా అద్వానీ!



బాలీవుడ్ స్టార్ కపుల్ సిద్ధార్థ్ మల్హోత్రా, కియారా అద్వానీ ఇటీవల తమ రెండో ప్రెగ్నెన్సీ గురించిన శుభవార్తను అభిమానులతో పంచుకున్న విషయం తెలిసిందే. ఈ ప్రకటన వచ్చిన కొద్ది రోజులకే కియారా తన భర్త సిద్ధార్థ్, కూతురు సారాయాతో కలిసి వెళ్ళిన హాలిడే ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఈ చిత్రాలలో కియారా ముఖంలో కనిపిస్తున్న 'మామా గ్లో' నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ వెకేషన్‌లో భాగంగా స్విమ్మింగ్ పూల్ దగ్గర సూర్యరశ్మిని ఆస్వాదిస్తూ, లేక్స్, కొండల మధ్య ప్రశాంతంగా గడుపుతున్న క్షణాలను ఆమె సోషల్ మీడియాలో పంచుకున్నారు.పాప గోప్యతను దృష్టిలో ఉంచుకుని కియారా దంపతులు తమ కూతురి ముఖం కనిపించకుండా జాగ్రత్తపడుతున్నారు. ఇక అక్టోబర్ 7న కియారా, సిద్ధార్థ్ తమ మొదటి బిడ్డ సారాయా పుట్టిన కొద్ది నెలలకే రెండో సంతానం కోసం ఎదురుచూస్తున్నట్లు ప్రకటించి అందరికీ సర్‌ప్రైజ్ ఇచ్చారు. గతంలో ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన కియారా, మాతృత్వం తనను వ్యక్తిగతంగా ఎంతో మార్చిందని, ప్రతి నిర్ణయం తీసుకునేటప్పుడు తన కూతురు గురించే ఎక్కువగా ఆలోచిస్తానని తెలిపారు. సినిమాల విషయానికి వస్తే, మాతృత్వం తర్వాత కూడా ఆమె తన ప్రొఫెషనల్ లైఫ్‌ను బ్యాలెన్స్ చేస్తూ, యష్‌తో కలిసి 'టాక్సిక్' చిత్రంలో కీలక పాత్రలో నటించి మెప్పించారు.



# అమితాబ్ బచ్చన్ 84వ పుట్టినరోజు వేడుకలు.. ముంబైలోని జల్సా వద్ద కోలాహలం

బాలీవుడ్ లెజెండరీ నటుడు అమితాబ్ బచ్చన్ 84వ పుట్టినరోజు వేడుకలు ముంబైలోని ఆయన నివాసం 'జల్సా' వెలుపల అత్యంత వైభవంగా జరిగాయి. అక్టోబర్ 11న ఆదివారం కావడంతో అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. అమితాబ్ ఐకానిక్ చిత్రాల పోస్టర్లు, భారీ కటౌట్లతో అభిమానులు తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఒక అభిమాని ఆయన బ్లాక్ బస్టర్ చిత్రం 'డాన్'లోని 'మై హూ డాన్' పాటను పాడుతూ, 84 సంఖ్యతో కూడిన పోస్టర్‌ను పట్టుకుని అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ వేడుకల్లో చిన్నపిల్లలు కూడా ఉత్సాహంగా పాల్గొని కుటుంబ సమేతంగా ఉన్న అమితాబ్ పోస్టర్లతో ఫొటోలు దిగారు. ప్రతి ఏటా అమితాబ్ పుట్టినరోజున ముంబైలోనే కాకుండా దూర ప్రాంతాల నుంచి కూడా అభిమానులు వచ్చి తమ ఆరాధ్య నటుడిపై ఉన్న ప్రేమను చాటుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి.

# ప్రభాస్ బర్త్‌డే కానుక.. థియేటర్లలో సందడి చేయనున్న డార్లింగ్ బ్లాక్‌బస్టర్ మూవీస్ 'వర్షం', 'ఛత్రపతి'!





పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ బర్త్‌డే వేడుకలను పురస్కరించుకుని ఆయన అభిమానులకు మేకర్స్ అదిరిపోయే సర్‌ప్రైజ్ అందించారు. రెబల్ స్టార్ కెరీర్‌లో మైలురాళ్లుగా నిలిచి, టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టించిన రెండు బ్లాక్‌బస్టర్ సినిమాలు మరోసారి థియేటర్లలో సందడి చేయడానికి సిద్ధమయ్యాయి.డార్లింగ్ ప్రభాస్ పుట్టినరోజు (అక్టోబర్ 23)ను కానుకగా ఆయన అభిమానులను అలరించేందుకు క్లాసిక్ లవ్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'వశ్రీ ప్రసాద్ అందించిన బాణీలు, గీతాలు నేటికీ శ్రోతలను అలరిస్తూనే ఉన్నాయి. ప్రభాస్ కెరీర్‌లో బిగ్గెస్ట్ కమర్షియల్ హిట్‌గా నిలిచిన ఈ కల్ట్ క్లాసిక్ మూవీని, ఇప్పుడు అత్యాధునిక 4ఖ విజువల్స్, డాల్బీ అట్మాస్ సౌండ్ సిస్టమ్‌తో బిగ్ స్క్రీన్‌పై చూసేందుకు ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.మరోవైపు, సంచలన దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి -- ప్రభాస్ కాంబినేషన్‌లో వచ్చినజ్‌ను రికారట్ సినిమాలు థియేటర్లలోకి వస్తుండటంతో, సోషల్ మీడియాలో రెబల్ స్టార్ ఫ్యాన్స్ హడావుడి అప్పుడే తారాస్థాయికి చేరింది. తెలుగు రాష్ట్రాల్లోని పలు థియేటర్లలో స్పెషల్ షోలు, భారీ కేక్ కట్టింగ్ వేడుకలతో థియేటర్లను హోరెత్తించడానికి డార్లింగ్ ఫ్యాన్స్ అంతా సిద్ధమవుతున్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.